ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1952 సం॥ ఆగస్టునెల 17_వ తేదీ, ఆదివారము

సీరియల్

1984

పందొమ్మిదివందల ఎనభైనాలుగు

జార్జి ఆర్వెల్

3

అనువాదం: శ్రీ జి. సాంబశివరావు

పుస్తకాల మీద పుస్తకం బల్లమీద నేవుంది. వ్రాసినకాగితం వ్రాసినట్లే వుంది. బడాభాయి వసించాలి అన్న వ్రాత, వ్రాతగానే వుంది. కాగితంమాస్తే, ఇంకో కాగితానికి ఆసిరా అంటుకొని వ్రాసినది, ఆ కాగితంమీద అర్థంకాక డమేగాక, కాగితంగూడా పాడైపోతుంది. ఎవరో వచ్చి తలుపుకొట్టారన్న భయంతో తాను కొట్టుకుపోతూవున్న పందర్భరలోగూడా, పిరాతో తడిగా వున్న కాగితాన్ని మూసి పుస్తకాన్ని పాడు చేద్దామన్న భావం విన్‌స్టన్‌కు కల్గలేదు. విన్‌స్టన్ నెమ్మదిగా తలుపుదగ్గరకు వెళ్లాడు. వినక్కు తిరిగిచూస్తే, పెట్టినపుస్తకం పెట్టినట్లు, వ్రాసినఅక్షరాలు వ్రాసినట్లు, నుమ్మం అవతలవున్నా పరే కన్పించేటట్లుగా వున్నాయి. ఈ విధంగా వ్రాయడం, అవివేకంగా వుంచడం, అంతకన్నా బుద్ధి తక్కువ పని ఇంకోటి లేదు.

భయంతో గుండె బిగుసుకుపోతున్నది. ఎల్లాగో ధైర్యంతెచ్చి తలుపు తీశాడు. ఎదురుగుండా నుమ్మం అవతల ఒక అడమనిపిస్తుంది. ముఖం అంతా ముడతలు; ఏదో దెబ్బతిన్నట్లు మాపులు; మనిషి కళతప్పినట్లువుంది. ఆమెను చూడగానే విన్‌స్టన్ గుండె బరువుతగ్గింది. భయం చేయిపెట్టి తీసినట్లు తొలగిపోయింది. ఆమె ఆవరణాల్లోనే, తానువుంటున్న అంతస్థులోనే, వేరభాగంలో కాపరంవుంటున్న పార్సన్స్‌భార్య.

'ఓహ్! కామ్రేడ్!' ఆమె విన్‌స్టన్‌ను పలుకరించింది. ఆ పల్కరింపులో లేశం లేదు. కంఠంలో ద్వారధ్యం లేదు. "ఓహ్! కామ్రేడ్! అడుగులచప్పుడు గుర్తుపట్టి నీవువచ్చావను కున్నాను. మూడంటిట్లో నీళ్లు పోయేకంతపాడైపోయింది. ఏమి అనుకోకపోతే ఒకసారివచ్చి దానిసంగతి ఏమిటో చూడు. ఏదో అడ్డం పడ్డట్టు వుంది."

ఆమెవయస్సు ముప్పది సంవత్సరాలకు మించివుండదు. కాని మనిషిమాత్రం అంతకన్నా ఎక్కువవయస్సు వున్నదానికి వలె కన్పిస్తుంది. ఆముఖంలో ముడతలను జాగ్రత్తగాచూస్తే, అవి దుమ్ముకొట్టివున్నట్లు తేలుతుంది, విన్‌స్టన్ ఆమెతోగూడా బయలుదేరాడు. రోజూ ఇట్టి పనులు ఏవో జరక్కుండా ఒక ఇల్లంటూ ఆ ప్రాంతంలోలేదు. ఇట్టితప్పులు పడకుండా జరిగేరోజూలేదు. ఈ విజయ ప్రాపాకాలు ఎప్పుడో తాతలనాడు, పంద్రెండ్రిదివందలముప్పైలోనో, ఆ ప్రాంతాల్లో మరిఎప్పుడో కట్టిన భవనాలు; ఇప్పుడు పడిపోవడానికి సిద్ధంగావున్నాయి. కప్ప నుసిరాలుతున్నది. ఖలికొంచెం ఎక్కువగావుంటే చాలు పంపులు విరుసుకుపోతాయి. వాకాలంలో ఇళ్లంతేవాన, చలికాలం దుకువున్న అవిరిగొట్టాలు, పాదుపుకోసంకట్టివేయకపోతే, కునికిపాట్లు పడుతూవుంటాయి. ఏది బాగుచేయించాలన్నా, ఎక్కడో అంతఃపురాల్లో వుండే కమిటీలు కదలాలి. ఒక్క టికీ బాగుచేయించన్నా, ఈ కమిటీలతోపని ఎండ్లకొద్దీ గాని తేలదు. అందువల్ల చేతనయినంతలోనూ, బాగుచేసుకుంటేకద్దు; లేకపోతేలేదు.

"టాం ఇంటిదగ్గరలేదు. అందువల్ల నిన్ను బ్రతిమాలుకున్నాను" అని ఏదో విధంగా పార్సన్స్‌భార్య పర్రి చెపుతున్నది.

పార్సన్‌లఇల్లు విన్‌స్టన్ ఇంటికన్నా పెద్దది. విన్‌స్టన్ ఇల్లు ఒకవిధంగా కిచాటుగావుంటే, పార్సన్‌లఇల్లు మరోవిధంగా కిచాటుగావుంటుంది. ఒకపది పనులువుచ్చి హూనం హూనంచేసిపోయినట్లుగా ఇల్లంతా నానాహాసుగాను వుంది. ఒకమూల ఆటవస్తువులు, హాకీకఱ్ఱలు, బాస్కెట్‌బాల్ పంతులు, పగిలిన ఫుట్‌బాల్ బంతులు, తిరగవేసి వుండి ఒక మూలపడి చెమటకంపు కొడుతున్న మట్టలాగూలు, ఇంటినిండాపడివున్నాయి. బల్లమీద ఏవో గిన్నెలు, కంచాలు, కుక్కచెవులు పడ్డపుస్తకాలు; గోడలకు యువజనసంఘం పతాకాలు, గూఢచారి సంఘాల జెండాలు వ్రేల్లాడుతున్నాయి. బడాభాయి పోస్టరు గోడకు ఎదురుగావున్న ఒకమూల అంటించబడివుంది. విజయప్రసాదాల్లో ప్రతిగదీ ఉప్పుకుచేరే కంపుకొడుతూ వుంటుంది. అదిఇక్కడాతప్పదేదు. ఈకంపుకు చెమటకంపు ఇంకొకటితోడు. ఒక్కసారి ఆ ఇంటోగాలిపీల్చినాలుచెమటకంపుతో ముక్కులు బద్దలైపోతాయి. అంతచెమటకంపు ఎక్కడినో చెప్పలేదు. ఆకంపుతోపాటే వ్యక్తి ఎవరూ ఇప్పుడు విన్‌స్టన్ చేతులు తిలకు పైగా ఎత్తాడు. ఇక్కడతేలకుండా కొడుతున్నది. ఆ మనిషు అదానిధంగా తయారైంది. అవతల ఇంకో గదిలో ఎవరో ఉలికి రికాగితం ఒకటి పుచ్చుకొని, తలదువ్వెన సహాయంగా, పర్యవర్తనంలోంచివస్తున్న మిలటరీ సంగీతానికి అనుగుణంగా వాద్యం వేస్తున్నారు.

"పిల్లలు" అని కొంత భయంతో పార్సన్‌భార్య అటుచూచింది "ఇవ్వాళ్ళవాళ్లు బయటికిపోలేదు. అయితే."

సగంమాట మాట్లాడి, సంగంమాట మింగడం ఆమెకు ఒక అలవాటు. కంటింట్లో నీళ్ళగుంట తలమునకలుగా నిండి, పొంగి పొర్లుతున్నది. మురికి కంపుముక్కును బద్దలుకొడుతున్నది. విన్‌స్టన్‌వంగి, గొట్టంసంగతి ఏమిటో చూస్తున్నాడు, అతనికి దగ్గరవస్తున్నది. అట్లా వంగినప్పుడల్లా అతనికి దగ్గరవస్తుంది. పార్సన్స్ భార్య ఏమిటో చేసే విధంగా అతనివంక దీనంగా చూస్తున్నది.

"టాం గనుక ఇంట్లోవుంటే, ఒక్క క్షణంలో దీన్ని బాగుచేసే వాడు. ఆయనకు ఇటువంటిపనులు చేయడమంటే ఎంతో సర్దా. బాగాచేస్తాడుగూడాను. టాం, మంచిపనివాడు."

విన్‌స్టన్ పనిచేస్తున్న మంత్రివర్గం సత్యశాఖలోనే పార్సన్స్‌గూడా పనిచేస్తున్నాడు. మనిషి బొద్దుగా, చురుగ్గావున్నట్లు వుంటాడేగాని బట్టమంద బుద్ధి. ఉత్సాహం ఒకటివుంది. పార్టీ అంటే అతిభక్తి; విశ్వసనీయ ఏమీ ఎరుగని భక్తి అది. మతికింకరులమీద కంటే, ఇట్టి మందబుద్ధులమీద నే పార్టీఅస్తిత్వం అంతా ఆధారపడివుంది. తనకు ముప్పైఐదు సంవత్సరాలువచ్చేదాకా పార్సన్స్ యువజనసంఘాల్లో పనిచేశాడు. యువజనసంఘాల్లోకి పంపించేదాకా, గూఢచారి సంఘాల్లో పనిచేస్తూవుండేవాడు. ప్రస్తుతం మంత్రివర్గం సత్యశాఖలో తెలివితేటలతో నిమిత్తం లేని తక్కువరకం ఉద్యోగంలో దేంట్లో నో పేసారన్నమాటే గాని, సమాజపత్రికలు, పార్టీ ఊరేగింపులు, ఇట్టివాటిల్లోపార్సన్స్ ఒళ్లుపంచి పనిచేయడమేగాక, అని అంటే చెవికోసుకుంటాడు. అటల కమిటీల్లో సభ్యుడు. ఇంకా ఇతర కమిటీలు ఇట్టివే ఎన్నో వుంటాయి. అన్నింటిలోనూ పార్సన్స్‌కు సభ్యత్వంవుంది. చుట్ట కాలుస్తూ పాకవిసుస్తూ, తాము ఏవిధంగా ప్రతిసాయంత్రం నాల్గు సంవత్సరాలపాటు సమాజ కేంద్రంలో హాజరయింది, కొంతగర్వంతో, కొంతఉల్లాసంతో వర్ణిస్తూవున్నప్పుడు పార్సన్స్ తనకు చూడవలసిందేగాని, చెప్పడానికి వీలు లేదు. పార్సన్స్‌లో ఇంకో విశేషంగూడావుంది. ఎక్కడవున్నాసరే, ఆ కాస్తే చెమటకంపునుబట్టి పార్సన్స్ అక్కడవున్నాడని ఇట్టే చెప్పవచ్చును. అతడు పడికష్టానికి బిరుదంలాగా తుకరపు, అతడు ఎక్కడికి పోతే అక్కడికి అతనితో పోటుముంటి పార్సన్స్ కదిలిపోయినా, ఆ కంపు అక్కడ మరికొంతసేపు తారుమట్లాడిగాని కదలదు.

"ఈ పట్టులను వూడదీసే రెంచి ఏమన్నా మీ ఇంట్లో వుందా?" అని ఆ పంపుగొట్టం పట్టులతో ఒకదాన్ని ఇటు అటు త్రిప్పుతూ పార్సన్స్ పార్సన్స్‌భార్యను అడిగాడు.

"రెంచా?" ఆమె అనుమానంలో పడిపోయింది. "నాకు తెలియదు. ఓ! తెలుసు; తెలుసు. పిల్లలేమన్నా..."

బయట బూట్లచప్పుడు; కాగితం-దువ్వెన వాయిద్యం నుంచి ఒక్కదివుపు, పిల్లలు కూచిచేసి వంటింటిమీదకు విజృంభించారు. పార్సన్స్‌భార్య యంత్రాన్ని తీసుకువచ్చింది. విన్‌స్టన్ నీటి కళతను బాగుచేసాడు. ఒక మోపెడు వెంట్రుకలతుట్టెను బయటకులాగితే గాని, ఆ కన్నం బాగుపడలేదు. చేతులుకడుక్కోవాలంటే చన్నీళ్లే; చన్నీళ్ళు పరిపుక్రింద చేతులు కడుక్కొని, తిరిగి ఇవతలగదిలోకి వచ్చేసాడు.

"చేతులు పైకెత్తు" అని ఎవరో రాతుసంగా కేకవేసారు. అటుచూస్తే ఒక తోమ్మిదేండ్ల పిల్లవాడు ఆటపిస్తోలును విన్‌స్టన్‌కుగురిచూచిపెట్టి, బల్లపై నుకగా నిలబడివున్నాడు. పిల్లవాడు అందంగా, పిల్లపస్తాదులాగావున్నాడు. అతని చెవులు, అతనికన్నా ఒక రెండేండ్ల చిన్నది. ఒక కొయ్యముక్కను పిస్తోలులాగా పట్టుకొని, అతని ప్రక్కనే నిలబడివుంది. ఇద్దరు నీలిరంగు మట్టలాగూలు ధరించారు. తెల్లనిచొక్కాలు తొడిగారు. ఎఱ్ఱని యూళ్ళు మెడలకు కట్టుకున్నారు. ఈ వేషధ్యానం గూఢచారి సంఘాల సభ్యులదే. విన్‌స్టన్ చేతులు తిలకు పైగా ఎత్తాడు. ఇక్కడతేలకుండా కొడుతున్నది. ఆ మనిషు అదానిధంగా తయారైంది. కొంత భయంవేసింది. పిల్లవాడికళ్లల్లో క్రూరత్వం కొంత గూడుకట్టివుంది. విన్‌స్టన్‌ను పట్టుకుతింటే, ఏదిన్నా ప్రయత్నకుబాదితే బాగుండును అన్న కోరికగూడా అతని ముఖంలో కన్పిస్తున్నది. ఇతడు వాకంటె పెద్దవాడు; పన్నెండు సాధ్యమూ అన్న అనుమానాకిబరులు, తన్న లేకపోతానా? అన్న ధిమాతో ఆ కుఱ్ఱవాడు కొట్టుకుంటున్నట్లు వుంది. భర్యంకొలి, అది నిజంగా పిస్తోలే అయితే! ఇంతవరకు బ్రతికాం అని విన్‌స్టన్ అనుకోకతప్పలేదు. పార్సన్స్‌భార్య ఒకసారి పిల్లవంక, ఒకసారి విన్‌స్టన్‌వంక చూస్తూ నిలబడిపోయింది. ఆ వెలుతురులో ఆ ముఖం ఆ ముడతలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఆ ముడతలు మట్టితో నిజంగా నిండివుండడంచూచి విన్‌స్టన్ ఆశ్చర్యపోయాడు.

వాళ్లంతే వాయనా! ఎప్పుడు ఇట్లాగే గల్లంతుచేస్తారు. అక్కడ ఉరితీయడం చూడటానికి పంపలేదనే ఈ గలంతేశాను. తీసుకు పోదామంటే తీసుకుపోతాడా అంటే ఇంకా అభిసురచివచ్చే వేళకాలేదు."

"మనం ఆ ఉరితీయడం చూడ్డానికి ఎందుకు వెళికరాదేమిటి?" అని ఆకుఱ్ఱవాడు తల్లివంక ఉరిమిచూచాడు.

"వెడదామే అమ్మా! వెడదామే అమ్మా!" అంటూ ఆ పిల్ల తల్లిచుట్టూ గంతులు వేస్తున్నది.

ఇంతకీ కథఏమిటంటే, ఈమధ్య కొంతమంది యూరేషియన్ సైనికులను పట్టుకున్నారు. వీళ్లు యుద్ధసెరస్తుల క్రింద విచారింపబడి, ఈ యాయంత్రం పార్కులో ఉరితీయ బడుతున్నారు. ఇట్టి సంఘటనలు నెలకు ఒకటిగా నన్నా, ఏయిర్ స్ట్రిప్‌లో జరుగుతూనే వుంటాయి. జనంపోయి చూస్తూవుంటారు. పిల్లలు ఈ ఉరితీయడం చూడాలని మారాం చేస్తూవుంటారు. విన్‌స్టన్

(6_వ పేజీ చూడుడు)

"ఏమి తమ్ముడుగా రెటు చేంచేసేరు!"

పిల్లడికి పాలిస్తూ విసుబూ ఈర్ష్యల జోడింపుతో అడిగింది జయలక్ష్మి భర్తని.

"ఏమో నాకేం తెలుసు?—ఎట్లో అలా వెళ్లుంటాడు." అన్నాడు వేణు నాథం తనకు నిజానికి ఆవిషయం తెలిసున్నా మరుగుపరుస్తూ.

"ప్రతీరోజూ రాత్రి ఏ లోమ్మిది పది గంటలకో వస్తూఉంటే అతగాడికోసం ఎవరు కనిపెట్టుకుంటారు?—పగలల్లా ఈ చంటివాడిని ప్రక్కన పెట్టుకొని చాకిరీ చేసి చేసి రాత్రి పదీ పదకొండువరకూ మేలుకొని ఎంతని చావడం?!" అంది జయలక్ష్మి, చంటివాడు పాలు త్రాగుతూ త్రాగుతూ నిద్రపోడం చేతి విసుబుతో లేచి మందం మీద కూర్చుంటూ.

"అంత కష్టంగాఉంటే వాడికా తిండివేళ అట్టిపెట్టేసి నీమానిమువ్వు పడుకోక్కా. ఎవరొద్దన్నారు?" అన్నాడు చిరాకుతో.

"అంతేగానీ, అతగాడ్ని భాయిజాలో ఉంచుతానంటారు?—టౌను మరి!... మీ తమ్ముడు ఎంతస్వేచ్ఛగా తిరిగి వా ఫరవాలేదు!—కాని నా తమ్ముడు మాత్రం వేళకి భోజనానికి రాకపోయినా, చెప్పినపని చెయ్యకపోయినా అగ్గిరుద్రులయి పోతారు... ఏమయినా సేను తిప్పు, మరేదక్కొ మొక్కొ లేనివాడుకదా!—మా అమ్మా నాన్నా బ్రతికుంటే ఇలా అక్రియించ వలిసి అగత్యమే లేకపోయేది వాడికి!"

"ఏమి తమ్ముడుగా రెటు చేంచేసేరు!"

పిల్లడికి పాలిస్తూ విసుబూ ఈర్ష్యల జోడింపుతో అడిగింది జయలక్ష్మి భర్తని.

"ఏమో నాకేం తెలుసు?—ఎట్లో అలా వెళ్లుంటాడు." అన్నాడు వేణు నాథం తనకు నిజానికి ఆవిషయం తెలిసున్నా మరుగుపరుస్తూ.

"ప్రతీరోజూ రాత్రి ఏ లోమ్మిది పది గంటలకో వస్తూఉంటే అతగాడికోసం ఎవరు కనిపెట్టుకుంటారు?—పగలల్లా ఈ చంటివాడిని ప్రక్కన పెట్టుకొని చాకిరీ చేసి చేసి రాత్రి పదీ పదకొండువరకూ మేలుకొని ఎంతని చావడం?!" అంది జయలక్ష్మి, చంటివాడు పాలు త్రాగుతూ త్రాగుతూ నిద్రపోడం చేతి విసుబుతో లేచి మందం మీద కూర్చుంటూ.

"అంత కష్టంగాఉంటే వాడికా తిండివేళ అట్టిపెట్టేసి నీమానిమువ్వు పడుకోక్కా. ఎవరొద్దన్నారు?" అన్నాడు చిరాకుతో.

"అంతేగానీ, అతగాడ్ని భాయిజాలో ఉంచుతానంటారు?—టౌను మరి!... మీ తమ్ముడు ఎంతస్వేచ్ఛగా తిరిగి వా ఫరవాలేదు!—కాని నా తమ్ముడు మాత్రం వేళకి భోజనానికి రాకపోయినా, చెప్పినపని చెయ్యకపోయినా అగ్గిరుద్రులయి పోతారు... ఏమయినా సేను తిప్పు, మరేదక్కొ మొక్కొ లేనివాడుకదా!—మా అమ్మా నాన్నా బ్రతికుంటే ఇలా అక్రియించ వలిసి అగత్యమే లేకపోయేది వాడికి!"

"నాది అర్థంలేని ఏడుపుగా నే తయారయింది. ఎప్పటికయినా వాది అర్థం లేని ఏడుపుగానే తయారవుతుందని నాకు తెలుసు!— గతిలేని నా తమ్ముడికి ఈ ఇంట్లో సర్వ సౌఖ్యాలూ లేవని ఏడవడంలో అర్థం ఏముంది గనక!" అని అంటూ దుఃఖాన్ని దిగమ్రింగలేక బయటికి వెళ్ళిపోయింది.

వేణునాథానికి చాలాచికాకేసింది— "కుళ్లు ఏడుపేడవకు!... అక్కడికి నా తమ్ముడికి మహాస్వేచ్ఛా సౌఖ్యాలనిస్తూ నీ తమ్ముణ్ణి ఓ కంబారి వాడిలా మాస్తుంన్నావనే కదూ నీ కుళ్లు?—నీ తమ్ముడికి నేచేసిన లోపమేమిటే మహా!... కడుపెక్కా తిండితింటుంన్నాడు. బట్టలు పుట్టిస్తున్నాను. స్కూళ్లు ఉత్తేలు కడుతున్నాను. కావలిసిన పుస్తకాలు కొంటుంన్నాను. అంతకన్నా నా తమ్ముడికి మాత్రం ఎక్కువ పడు పాయలేమి చెస్తున్నాను గనుక? బోడి ఈర్ష్యనుల్వ్వాను!— ఇప్పటికి సరిపోయింది గానీ ఇకముందెప్పుడూ ఇలా బాగకు. పాళపరే చి కాకు!" అన్నాడు కొంచెం కోపంతో.

"ఉన్న విషయాలంటే మీకెప్పుడూ చిరాకే కదండి!— కొంగ పాటుగా మీ తమ్ముణ్ణి నీ మాలకు పంపించడం, అతగాడికి మా తమ్ముడు చూడకుండా ఉన్నప్పుడు రహస్యంగా కాళీక్లబ్బులకు తీసుకెళ్లడం, నా తమ్ముడు చూడకుండా అతగాడికి చిరుతిళ్లకి డబ్బులిస్తూ ఉండడం— డబ్బులిచ్చి సినీమాకు పంపించడంతో!... పోనీ, తోటివాడు ఇంకొకడింట్లో ఉన్నాడు; వాడుకూడా సరదా పడ్డ తాడనే అభిప్రాయం ఉంటేగూ! మిమ్మల్ని అడగడానికి ధైర్యంలేక, నాదగ్గరకొచ్చి పిడ్చి పిడ్చి పడుకున్నాడు. 'నువ్వు గతిలేనివాడివి. అందరిలాగా స్వేచ్ఛా సౌఖ్యాలు పొందడానికి నీకర్హతలేదు!' అని చెప్పి ఈరుకోలేకపోయేను." అన్నది ఏడుస్తూ.

వేణునాథం మరక్కడుండ లేకపోయేడు. మరి సమాధానం ఇవ్వకుండా చొక్కా తొడుక్కొని వీధిలోకి వెళ్లిపోయేడు. పొద్దుపడకు పోదామనుకున్నవాడు ఆ వీధి మలుపుదగ్గర త్రోత్తిగా మళ్లీచెట్టు దగ్గర కట్టిన అరుగుమీద కూర్చొండి పోయేడు కూర్చుంటూ!...

నిజానికి తిను తిప్పపనే చేసేనను కున్నాడు. భార్య అలా ఏడవడంలో కొంత సబబు లేకపోలేదను కున్నాడు. ఏం?... తన తమ్ముడి ఈడు వాడే అయిన తన బావమరదికి కూడా సినీమాలు చూడాలనీ, కాఫీ హోటళ్లకు వెళ్లాలనీ, చిరుతిళ్లు తినాలనీ, ఇంటి సంబంధమయిన ఏ పనీ చేయకుండా హాయిగా స్వేచ్ఛగా తన తమ్ముడిలాగే ఉండాలనే కోరిక వాడికి మాత్రం ఉండదా?— ఆ చిన్న హృదయం లోపల్లోపల పడే బాధను తనతో ఇల్లడి చేయలేక అక్కయ్యతో చెప్పి ఏడ్వడంలో తప్పేముంది? తనతమ్ముడి లాగ ధైర్యంగా తనవడిగిన తన ఉద్దేశ్యాలను ఎలా సెరవేర్చుకోగలడుకి? ఒకవేళ తను తమ్ముడికి ప్రత్యేకించి డబ్బివ్వకపోతే అమ్మా నాన్న పడికి తెచ్చుకుంటాడు. కానీ తనబావమరిదికి తనతప్ప మరి వేరే ఇచ్చేవాళ్లెవరున్నారు?— ఇద్దరు ఒకే తుడువాళ్లు. ఒకేఇంట్లో ఉంటూన్నప్పుడు, అందులో ఒకడు మాత్రం స్వేచ్ఛా సౌఖ్యాలను పొందుతూ ఉంటే ఇంకొకడు ఈర్ష్యా అసూయలతో ఏడవడంలో తప్పేముంది? అదేమిటో గానీ తన తమ్ముడి విషయంలో తను ఇచ్చిన స్వేచ్ఛా సౌఖ్యాలను బావమరిదికి ఇవ్వడానికి తన మనస్సు ప్రతీ విషయంలోనూ అడ్డు పడుతూ ఉంటుంది!— ఆ రకమయిన మూసికొట్టుల్యానికి కారణం ఏమిటో ఎంత ఆలోచించినా అతనికి అర్థంకావడం లేదు.

—ఇక ఆరకమయిన తన మనస్తత్వాన్ని చూచి జయలక్ష్మి అన్నట్లేయి బాధ పడుతున్నదంటే ఏమీ ఆశ్చర్యం లేదనుకున్నాడు. ఏమయినా రక్త సంబంధం ప్రభావం చాలా గొప్పదని అనుకున్నాడు.

కలిసిచిన విషయాలనుగురించి ఆట్టే ఆలోచించి బుఱ్ఱ పాడు చేసుకోకూడనికి కాదు వేణు నాథం!—ఇక మున్ముందు అలాంటి ఈర్ష్యాభావం భార్యలో కలుగకుండా ఉంటే అందుకు, తన తమ్ముణ్ణి భాయిజాలో ఉంచి వాణి స్వేచ్ఛను అరికట్టి, తన బావమరిదిని అప్పటివరకూ తన తమ్ముణ్ణి చూచివిధంలో చూడాలనుకున్నాడు!—అలాఅయితే ఇంట్లో మరి గొడవలుఉండవని అతని అభిప్రాయం.

* * *

ఆ మర్నాడు ప్రత్యేకించి తన బావమరిదికి తనే డబ్బిచ్చి సినీమాకు వెళ్లమన్నాడు. రామం ఆశ్చర్య పోయేడు తన బావగారిలో అకస్మాత్తుగా కచ్చిన మార్పునిచూచి. జయలక్ష్మికి కూడా ఆశ్చర్యం కలిగింది. ఆ మార్పుకి కారణం తన పాధింపేనని ఆమెకు తెలుసు.

ఇక తన బావమరిది ఊరికే ఎత్తకవాడికి పూర్తి స్వేచ్ఛ నిచ్చేసేడు. పాడదగకపోయినా పిసీమాలకు డబ్బులిస్తూ ఉండడం, కాఫీహోటళ్లకు తీసుకెళుతూ ఉండడం, అప్పుడప్పుడు చిల్లరడబ్బు లిస్తూఉండడం, ఇంటి సంబంధమయిన ఏ పనినయినా తన తమ్ముడిలాగానే, బావమరిదికి చెప్పకపోవడం, ఆఖరికి 'చదువుకోరా!' అనే నా చెప్పకపోవడం మొదలయినవన్నీ చూశేసేడు. తన తమ్ముడికికూడా ఆ రకమయిన స్వేచ్ఛనే సరిసమానంగా ఇస్తే, ఏదో ఓలోపం వచ్చిందని ఈర్ష్యా అసూయలతో తనను అపార్థం చేసుకుంటుందని, అదివరకు తన బావమరిదినిచూచిన విధంలో తమ్ముణ్ణి చూడ్డం మొదలుపెట్టేడు!

కానీ తమ్ముడు గోపీకి అది చాలా బాధ అనిపించింది. అలా బాధ అనిపించడంకూడా సమాజమే!—దానంతటికి కారణం పదేపదేని గోపీ దుఃఖం!—ఎటూ వెళ్ళనివ్వకుండా భాయిజాలో ఉంచడంవల్ల గత్యంతరంలేక పడివేసాడు. అదయినా ఎందుకొచ్చిందీ దిక్కు పనే బాధలోనే పడివేసాడు. పెద్ద పరీక్ష లయినా!—శెలవలే చేసాడు. అమ్మా నాన్న దగ్గరకు వెళ్లేడు వాళ్ళూరు. వాళ్లతో ఉన్నవి లేనివి అన్నీ కల్పించిచెప్పేడు. అన్నయ్య తనను పరిగ్గా చూడలేదనీ, తనకేం చెపితే అంతేననీ, తన కోసం బారి వాడిలా అన్నాళ్లయి చూచేదనీ, పదిన తమ్ముడంటే అన్నయ్య పడిచచ్చిపోయేవాడనీ, వాడిసెంతో అభిమానంతో చూచేవాడనీ, ఏమైనా పదిన చేతుల్లో అన్నయ్య కీలుబొమ్మ అనీ, ఇకతను

(ర_వ పేజీ చూడుడు)

కథానిక

అపార్థాలు

శ్రీ ఆకుండి నారాయణమూర్తి

భూములమీద క్రొత్త పన్నులు

1

అభివృద్ధి పన్ను

శ్రీ వి. వి. సుబ్బారావు

మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం భూమిశిస్తుపై పన్ను భారీ వేయటంలో కొంత అర్థముందు ఎందుకన, కాంగ్రెసు సంస్థయొక్క ప్రధాన లక్ష్యము వేళములో సమాకార ప్రజా సంపద నెర్పరచటమే, కానీ, ఈ భూమిపై వేయబడిన అభివృద్ధిపన్ను ఎవ్వరినీ సంతృప్తిపరచలేదు. బడ్జెటుపై జరిగిన సాధారణ చర్చకు సమాధానమిస్తూ రాష్ట్ర ఆర్థికమంత్రిగారు "రాష్ట్రముయొక్క ప్రజలందరికీ మెరుగైనదానిన్ / అప్రయత్నంగా అదాయాన్ని పొందేవారిపై పన్ను వేయకుండా వెచ్చించటం న్యాయంకా" దన్నారు. ఆర్థిక మంత్రిగారి వాదంతో నేనూ ఏకీభవిస్తున్నాను. అయితే, ఈ విధానాన్ని పక్షపాతములేకుండా తగిన ప్రతిఫలమైన నష్టపరిహారంతో చేస్తేసరి. ఈ రెండు ఉద్దేశ్యాలకు భిన్నమైతే ఈ అభివృద్ధిపన్ను సహేతుకమూ, తార్కికము, న్యాయబద్ధమూ కాదు.

ప్రచురించిబడ్డ చిత్తు చట్టాన్ని పరిశీలించిన తరువాతి నేనే క్రింది సంగతులన్ని ప్రత్రికాప్రకటన రూపంలో వెలువరించదలచాను. చిత్తుచట్టములో, "భూమిపై వేయబోయే అభివృద్ధిపన్ను 1948 సం. జనవరి 1 వ తేదీ తరువాతి నీటి పారుదల పొందిన భూములకంతా వర్తిస్తుందన్నారు. ఈ సూత్రము ముఖ్యంగా రాయలసీమ ప్రజలకు, కొంతవరకు రాష్ట్రప్రజలందరికీ మొత్తంమీద దెబ్బతీస్తున్నది. నీటివనరుల విషయంలో రాష్ట్రమందు రాయలసీమ చాల వెనుకబడిన్నట్టి ప్రాంతము. మలబారు, ఉభయ నిజాళజిల్లాలు కూడా ఈ పన్నువల్ల ఎంతో నష్టపడిపోతాయి. పై పేర్కొనబడినట్టి ప్రాంతాల్లో భారీ నీటివనరులే 1948 సం. ముందు పూర్తిచేయబడలేదు. ఆర్థిక మంత్రిగారి వాదం ప్రకారం రాష్ట్ర ప్రజలందరిసొమ్ము పన్నులేకుండా ఏ ప్రాంతంవారిపైనా ఖర్చు చేయగూడదట! ఆ పక్షంలో, రాష్ట్రప్రజలందరి పెట్టిన పెద్దపెద్ద మొత్తాల్ని మెట్టూరుడాముక్రింద తెమిళవాడులోనూ, గోదావరి, కృష్ణా డెల్టాలక్రింద సర్కారుజిల్లాల్లోనూ ఖర్చుపెట్టినారు కదా 1948 సం. ముందుకే వాటికి నష్టపరిహార మేమిటి? ఇందులకు మంత్రిగారేమి చెప్పగలరు?

ప్రకృతిలో మద్రాసు ముఖ్యమంత్రిగారు చాల తెలివైనవారు. కాబట్టే భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కడపలో. ఉపన్యసిస్తూ "పబ్లిక్ పర్పస్ అనాళు వాళు రెండవశత్రువు"అన్నారు. వారు "రెండవశత్రువును" శాధ్యమైనంతవరకు "మొదటిశత్రువు"(కమ్యూనిస్టుపార్టీ)కలెనే అణచాలనుకున్నారేమో; అది సాధ్యంకాదని మా అభిప్రాయం. జూటలహర్షులోను, అస్సాంపు పత్రికా ప్రకటనలలోను ప్రభుత్వము వాస్తవాన్ని కప్పిపుచ్చాలని చూస్తున్నది. ప్రభుత్వానికి ఎక్కువ డబ్బుతో అవసరముంటే ఇంకొక విధమైన పన్నులవిధానాన్ని ఆలోచించాలి. అభివృద్ధిపొందని ప్రాంతాల పేద ప్రజలపై పన్నులు వేసేందుకు పూనుకోవటం న్యాయంకాదు. నా కాళ్ళ ర్యమేమంటే అయిదారుగురు శాసన సభ్యులైనా బడ్జెటుపై జరిగిన సాధారణ చర్చలో ఈ విషయమై ప్రస్తావించకపోవటమే! నాకు దీన్ని అంతశ్రద్ధగా పరిశీలించలేదనుకొంటాను.

ఈ పన్ను పేద ప్రజలపై పడుతోందనటమే కాకుండా, నీటివనరుల అధపర మెక్కువగావుంటే మనకుబడిన ప్రాంతాలకు చాల పెద్దదెబ్బ. గొప్ప ప్రాజెక్టులు 1948 సం. ముందు రాయలసీమలో ఏవి నిర్మింపబడలేదు. తుంగభద్ర, భైరవానితిప్ప ప్రాజెక్టులు నిర్మాణంలో వున్నాయి. అట్టి ప్రాజెక్టుల క్రింద లాభపడబోయే పేదరైతులు ఈ అభివృద్ధిపన్ను చెల్లించవలసి వస్తాంది. ఇదుమీదికి బీదరైతులకు ఈ పన్నుభారం మెట్టుపిటంలో ఎవరైనా ఊహించ దచ్చు ఇకముందు ప్రజలు ప్రాజెక్టులు కావాలని కోరేబదులు వద్దని అంగీకరచేయగలరు. రాజాజీ ప్రభుత్వము ఎవిధంగా రాయలసీమను అభివృద్ధి చేయగలదో, ఈ ఇదుమీదికి ప్రజల వారిద్వారాన్ని ఎట్లు రూపుమాపగలదో? రైతుల కష్టాల్ని దృష్టిలో పెట్టుకొని అన్ని ప్రాంతాల శాసనసభ్యులు ఈ చట్టానికి వ్యతిరేకించాలి. అలా కాకుంటే రాయలసీమ, ఉభయ నిజాళజిల్లాలు, మలబారు శాసనసభ్యులపై ఎక్కువబాధ్యత పడగలదు. ఎందుకంటే ఈ చట్టం వారివారి ప్రాంతాలకు అనువర్తిందకుండేట్లు మినహాయింపు చేయించుకోవాలి. వాండ్లుఇలా చేయకపోయినారంటే వారిపార్టీ, తదితర విషయాలతో సంబంధం లేకుండా ప్రజల్లో గొప్ప విమర్శకు పాత్రులౌతారు.

రాజాజీ ఇప్పటికే విద్యాపథకాన్ని పొందివున్నారు. కాబట్టి శాసనసభలో చట్టాన్ని సవరించుకోగలరు. అయినా శాసనంలో వుంటే ఈ అవకతవకలు పరిశీలించబడింది. కడ సెక్షన్ (1) వ. సూత్రంలో "క్రొత్త నీటివనరులవల్ల నీటిపారుదలపొందే ఏ భూమి పైనైనా ప్రభుత్వం ఆ ఎక్కువైన నికరాదాయాన్ని లెక్కకట్టి, అభివృద్ధి వ్యవసాయానికై ఖర్చు చేయబడే మొత్తాన్ని ప్రభుత్వంవారు ఆమోదిస్తూ (2) 30 రెట్లు భూమిపై క్రొత్తగా రానున్న ఆ నికరాదాయాన్ని భూమి యొక్క విలువగా స్వీకరించి, దానిలో సర్ద మొత్తము అభివృద్ధిపన్నుగా తీర్మానించబడుతుం" దని చెప్పబడింది.

ఈ చిత్తుచట్టం ప్రకారం ఆలోచిస్తే నీటిపారుదల సౌకర్యం పొందిన తరువాతి ఒక్క ఎకరా నికరాదాయం రు.50-0-0గా తీసికొని 30 రెట్లుభూమి యొక్క నిష్కర్షమైన ధర అంటే రు. 1,500-0-0 అవుతుంది. అభివృద్ధికై చేసేపనుల ఖర్చు క్రింద రు. 800-0-0 తీసివేస్తే, ఎకరా ధర రు. 1200-0-0 అనీ, అందులో సగం మొత్తము భూమి యొక్క అభివృద్ధిపన్ను అనగా రు. 600-0-0 మొత్తం అవ

సబ్సిడీ స్కీము క్రింద బావుల త్రవ్వకం

1953 జూన్ వరకూ గడువు పొడిగింపు

(స్వకీయ విలేఖరి)

కడప, ఆగస్టు 14 - క్రిందటి నెల జారీచేసిన ఉత్తర్వును సవరిస్తూ 1948-49, 49-50 సం॥ రాలలో బావుల సబ్సిడీ స్కీముక్రింద ప్రభుత్వ ధన సహాయం పొందినవారు, బావులత్రవ్వకం పూర్తి చేయుటకు గడువు 1953 జూన్ 30 వ తేదీ వరకూ పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు చేసింది ఈ ఉత్తర్వుకాలమున పరిస్థితుల వైపరీత్యంవల్ల దెబ్బతిన్న కడప, చిత్తూరు, చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాట్, గుంటూరు నెల్లూరు, కర్నూలు, అనంతపురం, దక్షిణార్కాటు, తిరుచిరపల్లి రామనాథపురం, కోయంబత్తూరు, మధుర జిల్లాలకు వర్తిస్తుంది. క్రితంనెల జారీచేసిన ఉత్తర్వు 1950-51,51-52 సంవత్సరాల సబ్సిడీ స్కీముకు మాత్రమే వర్తించునట్లు జారీ చేయబడింది.

అయితే ఈ జిల్లాలలో 1951-52 సబ్సిడీ స్కీముక్రింద బావులకు సబ్సిడీ మంజూరు చేసినట్లు లేదు. 48-49,49-50, 50-51 స్కీములక్రింద సబ్సిడీ మంజూరు చేయబడిన 1875 బావులకు జూన్ ఆఖరులోగా 885 మాత్రమే పూర్తి అయినవి. (స్వ. వి.)

వెంటనే కావలెను

అబాలగోపాలము విధిగా చదువతగిన ఉత్తమగ్రంథములు. కోరిన మీదట ప్రతి గ్రామమున ఏజంట్లు కావలెను. వివరములకు: సాధన గ్రంథమండలి, కావలెను.

దక్షిణ రైల్వే.

రాయపురం రైల్వే స్టాకు డిపో వద్ద వాడిన ఖాళీ గోనె సంచులను 15-9-1952 తేది మొదలు 30-11-1952 తేదివరకుగాని ఈలోగా గ్రేయింగ్ షాపు అర్డనెన్సేషన్ యూనిట్ వేసినయెడల అంతవరకు గాని, కొనుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

2. టెండర్లు నిర్ణీతఫారములో పంపవలెను. ఒక్కొక్క ఫారము ఖరీదు (క్రింద రు. 1/- (ఒక రూపాయి మాత్రమే) మద్రాసు, పార్కు టౌన్‌లోని, యీ రైల్వే పే-మాస్టర్ అండ్ కాషియరుకు చెల్లించవలెను.

3. టెండర్లు పెట్టదలచినవారు, టెండరు ఫారము ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ముకు పే-మాస్టరు & కాషియర్ వల యివ్వబడు అఫీషియల్ రశీదును హాజరుపెట్టి దినవు పంతకము వారు ఆఫీసునుండి నియమ నిబంధనలతో సహా టెండరు ఫారము పొందవచ్చును. టెండరు ఫారము ఒకరిది మరొకరికి మార్చుకొనకూడదు. దాని ఖరీదు వాపసు చేయబడదు.

4. నిర్ణీతమైన ప్రోఫార్మాలో పూర్తిజీతములో రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికేటు దాఖలు చేసినట్లే, టెండర్లు స్వీకరింపబడును. రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికెటు ప్రోఫార్మాలో దినవు పంతకముదారు ఆఫీసుముందు ఉచితముగా పొందవచ్చును.

పనులు విధింపదగిన ఆదాయము లేక ఉండువల్ల పన్ను చెల్లుబడి సర్టిఫికేటు ప్రోఫార్మాలో పంపలేని టెండరుదార్లు ఆ విధముగా ఒక ప్రమాణమూలకమైన అఫిడవిటును త్రవాసి దాని యదార్థతను గురించి అందుకు సంబంధించిన ఇతర కాగితాలను ఆఫీసరుచేత గూడ పంతకము చేయించి పంపవలెను.

ర. 2-9-1952 తేది సాయంత్రము 8 గంటల లోగా టెండర్లు పూర్తి చేసి దాఖలు చేయవలెను.

కంట్రోలర్ ఆఫ్ గ్రేయింగ్ షాపులు,
కంట్రోలర్ ఆఫ్ గ్రేయింగ్ షాపు ఆఫీసు, మద్రాసు బీచ్ స్టేషన్ బిల్డింగ్సు,
14-8-1952. మద్రాసు-1.

(బహిష్టు) ఏ హేతువువలన అగిపోయినను విరసాయమైన ఋతువు (గర్భస్రావం రితన్నర) నివారించినచో ఒక్కరోజులో తిరిగి యథావత్కరమ మొదలుపెట్టును ఉ 7-0-0 నంచాలు విరోధమునకు "పర్వతి" శాస్త్రీయకము దూ 4|- ఎర్రకాయము దూ 7-8-0. పి. పి. అణాలు 14.

(ఒరుబీజము) పిల్లకాయవాపు. మూర్ఛ, ఒరుబీజము, వాతరోగము, పి పౌండ్ లేయిర్‌తో పెంచిన వివరించబడును మొదటారుకు. దొప్పి వాపు క్రమమే. పోవును ఉ 4 లోపల మండు దూ 3

KAVIRAJ R N CHAKRAVARTY (A.P.)
BHAWANIPORE — CALCUTTA 25

స్టాకిస్టులు:- మెస్సర్సు మిల్టా అండ్ మిల్లర్, 157, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు: అప్పాఅండ్ కంపెనీ, మద్రాసు

గనోక్వెల్
ఉన్నిసిగలకు గంటలలోగుణము
ఈశ్వరఫార్మసీ రాజమండ్రి.

పడమటిదివందల ఎనభైనాలుగు

(5 వ పేజీ తరువాయి)

పార్సన్స్ భార్యవద్ద సెలవుతీసుకొని, కడపదాట, ఆరు అడుగులు వెళ్లాడో లేదో, ఏదో గులకరాయి వంటిదివచ్చి మెడమీద తగిలి చురుక్కుమంది. ఎఱ్ఱగా కాల్చిన దబ్బనంపెట్టి గుచ్చినట్లు బాధపెట్టింది. ఇనప్కు తిరిగి చూచేటప్పటికి, పార్సన్స్ భార్య కుఱ్ఱవాణ్ణి, వెనక్కు ఈడ్చుకుపోతున్నది కుఱ్ఱవాడు పంగలకఱ్ఱవంటి అయుధాన్ని జేబులో పెడుతున్నాడు. తల్లి కుఱ్ఱవాణ్ణి, లోపలకులాగి తలుపు వేస్తున్నది; పిల్లవాడు "వీడు గోల్డ్‌స్టీన్" అని అరుస్తున్నాడు. ఇదంతా చూచినా విన్‌స్టన్‌కు ఏమీ అనిపించలేదు గాని, పారిపోయిన ఆమెముకంలో తొంగి చూచిన నిస్సహాయస్థితి, ఆ నిస్సహాయస్థితిని ఆవరించి వున్న సాధ్వ సభావం పట్టిఇచ్చాయి.

విన్‌స్టన్ తిరిగి తన గదికి వచ్చాడు. సర్వదర్శనాన్ని తిప్పించుకొని, గోడలో గూడులో యదాస్థానంలో తిరిగి ప్రవేశించాడు మెడ ఇంకా నొప్పి పెడుతూనే వుంది చేతితో ఆ దెబ్బ తగిలిన చోటును రుద్దుకుంటూ కూర్చున్నాడు. సర్వదర్శనంలో పంగితం ఆగిపోయింది. కొత్త గా తయారైన యుద్ధనౌక జలదుర్గాన్ని గూర్చి, దాంట్లో అమర్చబడి వున్న ఆయుధ విశేషాలను గూర్చి, పాశవికమైన ఆనందాన్ని ఒలకపోస్తూ, ఎవరో మిలటరీ వాళ్లా వ్యాఖ్యాతి ఉపన్యసిస్తూన్నాడు.

ఆ పిల్లలను పెట్టుకొని, పార్సన్స్ భార్య ఎంతభయంతో, జీవితాన్ని గడుపుతున్నదో గదా! ఈ ఆలోచన విన్‌స్టన్ తలలో ఆడింది. ఒక సంవత్సరం, లేదూ, రెండు సంవత్సరాలు గడిస్తే, ఆమె మీద పిల్లకాపలా ఎక్కువై పోతుంది. ఈ మనిషిలో పార్టీ చాదస్తం వదలినచిహ్నాలు ఎపుడు కన్పిస్తాయా ఎపుడు మనిషిని మతికింకరులకు పట్టి ఇద్దామా? అని ఆ పిల్లలు ఈ కాపలా కాస్తారు. ఎయిర్ స్ట్రిప్‌లో అందరు పిల్లలూ అంతే. వాళ్ళతో వేగడం మహాకష్టం, గూఢచారి సంఘాలని, అవ్వనీ, ఇవ్వనీ, పెట్టి, ఈ పిల్లలకు ఈ తరిఫీదు ఇస్తారు: దానితో పిల్లలు మరీ విఱ్ఱవీగి పోతున్నారు. ఇంట్లో ఇంత విఱ్ఱవీగే ఈ రకం పిల్లలలో అదేమి విచిత్రమోగాని, పార్టీ క్రమశిక్షణకు ఎదురు తిరుగుదామన్న భావాన్ని ఈ తరిఫీదు కల్గించడం లేదు. సరిగదా, పార్టీని, పార్టీకి సంబంధించిన ప్రతిదాన్ని పూజిస్తూ వుండటం జరుగుతున్నది. ఆ పాటలు, ఆ ఊరేగింపులు, ఆ జెండాలు, ఆ ఉత్సవాలు వక్రీకరింపుల్లతో ఆ కౌల్పులు, ఆ నినాదాలు, బడాభాయికి చేసే ఆ వీరపూజ ఇదంతా యీ పిల్లలకు ఒకమహాద్భుత క్రీడాకలాపంగా పరిణమిస్తున్నది. వారి క్రోధమంతా, పార్టీ రాజ్యం విరోధులమీదకు, విదేశీయులమీదకు, విప్లవోద్యమలమీదకు, విధ్వంసకులమీదకు, మతద్వేషరాధులమీదకు మళ్లించబడుతున్నది. ముప్పయిఏండ్లు నిండిన వారు ఎవరైనాసరే, తమకడుపున బిడ్డలంటేనే హడిలి చస్తూవుండవలసి వస్తున్నది. అందుకు తగినట్లుగానే వారానికి ఒకసారన్నా ఇట్టి "బాలవీరులను" గూర్చిన వార్తలు, కథలు పైస్సు పత్రికలో పడుతూవుంటాయి. తమ తల్లి దండ్రులు ఏకాంతంలో మాట్లాడుకుంటున్న రహస్యాలను ఏ గోడ చాటున నుంచునో, ఏ తలుపుసందున దాక్కునో విని ఏపిల్లో, ఏ పిల్లవాడో మతికింకరులకు వారిని అప్పగించివేస్తారు. ఈ విధంగా అప్పగించేవారంతా బాలవీరులక్రింద గుర్తింపబడి, వినుతింపబడి, పత్రికలలో వారినిగూర్చిన కథలు కడుతూవుండటం మామూలుగా జరుగుతున్న విషయం.

పరగలకఱ్ఱ పుచ్చుకొని, రబ్బరులో గులకరాయిపెట్టి, చెవిదాకాలాగి పార్సన్స్ కొడుకుకొట్టిన దెబ్బ పెట్టిన బాధ ఇప్పుడిప్పుడు పర్దుకుంటున్నది. విన్‌స్టన్ కలంపుచ్చుకొని, డెయిరీ వ్రాద్దామా వద్దా? వ్రాస్తే యేమి వ్రాద్దాం? అని ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఆలోచనలు అట్లా అట్లామసలి ఆఖరికి ఓబ్రియన్‌మీద కేంద్రీకృతం అయినాయి.

సంవత్సరాల క్రిందటి సంగతి— ఎంతకాలం అయింది? ఏడుసంవత్సరాలయి వుంటుంది. ఆ ఏడు సంవత్సరాలవాడు ఒక కల వచ్చింది. తాను ఒకచీకటిగదిలో నడుస్తున్నాడు. ఆ ప్రక్కన ఎవరో కూర్చునివుండి, తాను అన్యక్షిని దరిసినప్పుడల్లా చీకటిఅంటూలేని సుభ్రమైన గదిలో మనం కలుసుకుందాంలే" అని అన్యక్షి యదాలాపంగా అన్నట్లు అది వింటున్నట్టు, ఆ అనడంలో కొంత తొందరవుంది. ఆఅనడం సాధారణంగా ఏదో సామాన్యపుమాట అంటున్నట్లువున్నదేగాని, అధికారాన్ని జతచేసి ఆజ్ఞాపిస్తున్నట్లు లేదు. తాను మాత్రం ఆమాటవిని ఆగలేదు. అట్లాగే కదిలిపోయాడు. ఆకలలో ఆమాటలను తాను విన్నప్పుడు, అవి విచిత్రంగా కన్పించక పోవడం, విన్‌స్టన్‌కు ఇప్పుడు విచిత్రంగా కన్పిస్తున్నది. ఆ తర్వాత తర్వాతగాని, నిజానికి తనకు, ఆమాటలలోవున్న వైచిత్ర్యం గోచరంకాలేదు. ఆకలకుముందూ, ఆకలకు అనంతరమూ, ఎప్పుడు తాను ఓబ్రియన్‌ను పెందలిసారిగాకలుసుకున్నదీ విన్‌స్టన్‌కు గుర్తులేదు. కలలో అచీకటి గదిలో తనకు విన్పించిన ఆ కంఠం ఓబ్రియన్ కంఠంలాగే వున్నదన్న సంగతిని తాను ఎప్పుడు గుర్తించిందీ గూడా విన్‌స్టన్‌కు ఇప్పుడు జ్ఞాపకం లేదు. ఏది ఎట్లాఅయితేఏం? ఆకలలో తాను విన్నకంఠం ఓబ్రియన్‌కంఠం నిస్సందేహంగా ఇప్పటికే ఒకటిగానే వున్నాయి. ఆచీకటిలోవుండి, తన వెవులో ఆమాటలను ఊదినవాడు గూడా ఓబ్రియనే. అందులో అనుమానం ఏమీలేదు

ఇవ్వాళ్ళ ఉదయం రెండునిమిషాల ద్వేషం అప్పుడు ఓబ్రియన్ కళ్ళలో ఏదో వెల్లుకన్పించిన అనంతరం, ఇప్పుడు గూడా ఎప్పటిలాగానే, అతడు తనకు మిత్రకోటిలోనివాడో, శత్రుకోటిలోనివాడో తెల్సుకోవడం విన్‌స్టన్‌కు కష్టమే అయిపోయింది. అదీకాక ఆ విషయం ఏమిటో తెల్సుకోవాలన్న కుతూహలం గూడా విన్‌స్టన్‌కు కల్గడం లేదు. తనమధ్య, అతనిమధ్య ఒప్పందం కాని ఒప్పదం ఒకటి అనుబంధంలాగా ఏర్పడింది. తన్ను అతడు, తాను అతణ్ణి, అర్థంచేసుకున్నట్లు ఈ ఒప్పందం భాసిస్తున్నది. ఇది ఒక ఇద్దరిమధ్య వున్న ప్రేమానుబంధంకన్నా, ఒక ఇద్దరిమధ్య నడిచే భాగస్వామ్యంకన్నా, మహీయమైనట్టిదిగా విన్‌స్టన్‌కు కన్పిస్తున్నది. "చీకటి అంటూ ఏమీలేని సుభ్రమైన ఒక గదిలో మనం కలుసుకుందాంలే" అని ఓబ్రియన్ అన్నాడు. ఆ మాటలకు అర్థం ఏమిటో అప్పుడు కాదుగదా ఇప్పుడు గూడా విన్‌స్టన్‌కు తెలియదు. కాని, ఏదో ఒకరోజున, ఏదో ఒకవిధంగా ఇది నిజమవుతుందన్న భావం మాత్రం అతని మనస్సులో కౌపురం ఏర్పాటుచేసుకుంది.

సర్వదర్శనంలో అంతదాకా విన్పిస్తున్న కంఠం హఠాత్తుగా ఆగిపోయింది. కావాలన్నవినవంటి కంఠం ఒకటి ఎవరికో స్పష్టంగా, సుష్ఠుగా, సుచిరంగా శైశ్చిల్యతా స్థితిని పొందివున్నవాయుతరంగాలలో తేలివచ్చింది ఆ కంఠం గంభీరంగా విన్పిస్తున్నది- "ఇదిగో, పాపభాసంగా వినండి. మలబారు రంగంనుండి ఇప్పుడే ఈ తాజా వార్త వచ్చింది. దక్షిణభారతదేశంలో మన బలాలు అతి ఘనమైన విజయాన్ని సంపాదించాయి. ఈ మహాఘన విజయం వల్ల యుద్ధం అంతమయ్యే రోజులు కనుచూపుమేరలో కి వచ్చినట్లేనని చెప్పవచ్చు. అట్లాచెప్పగల అధికారం వాపస దత్తం చేయబడింది. ఇది అవార్డు."

ఇదేదో దుర్వార్తేనే అని విన్‌స్టన్ అనుకున్నాడు. అనుకున్నట్లుగానే యురేషియన్ సైన్యాన్ని ఆరంగంలో ఒషేనియా సైన్యాలు ఏవిధంగా భూతమార్చిందీ, మనుష్యులు తగిపడడటం, రకం ఏరులుగాపారడం ఈఅన్నింటితో సహా విపులంగా వర్ణితమైంది. చంపబడిన శత్రువుల సంఖ్య, ఖైదీలుగా పట్టుకోబడిన శత్రువుల సంఖ్య అర్థుదార్లూవుంది. గాని వందల్లో లేదు. ఈ వార్త చెప్పి ఆగితే బాగానే వుండేది. దీనితోపాటు ఇంకోమాటగూడా జాతి వచ్చింది. వచ్చేవారంనుంచి చాకలెట్ రేషను ముప్పయి గ్రామాలనుంచి-ఇరవై గ్రామాలకు తగ్గించేస్తారు.

విన్‌స్టన్ మళ్ళీ త్రేన్చాడు. విజయపానకం విసాపూర్తిగా తగ్గిపోతున్నది. అది తగ్గుతున్న కొద్దీ వంటిలో శక్తి గూడా తగ్గుతున్నట్లు కన్పిస్తున్నది. మలబారు రంగంలో పాధించిన ఘన విజయంవల్లనే. లేకపోతే, ఈ చాకలెట్ రేషన్ తగ్గించడం మూలంగా కలిగే నిస్పృహను ముంచివేయడానికో అన్నట్లు సర్వదర్శనం ఒకసారి 'ఇది నీకోసం, ఒషేనియా' అన్నశ్రుతిలోకి మారిపోయింది, ఆపాట వినిపించగానే ప్రతివ్యక్తిలేచి తల ఒంచుకొని చేతులు కట్టుకొని నిలబడాలి. ఇప్పుడు తాను కూర్చున్న చోటునుంచి, సర్వదర్శనంలో కన్పించడు గనుక విన్‌స్టన్‌కు అబాధ తప్పింది.

'ఇదినీకోసం ఒషేనియా' గీతాలాపం పూర్తిఅయిన అనంతరం దేశవాళీ సంగీతం ప్రారంభమైంది. సర్వదర్శనం వేపుకు వీపుపెట్టి విన్‌స్టన్ కిటికీదగ్గరకు వెళ్ళి బయటకు తొంగి చూచాడు. ఇంకా ప్రొద్దు బాగానే వుంది. ఇంకాకొంచెం చలిగానేవుంది. ఎక్కడో దూరంగా రాకెట్ బాంబు పడి బద్దలై, బహ్మాండమైన ధ్వనితో లండన్ అంతా ప్రతిధ్వనిస్తున్నది. ప్రస్తుతం వారానికి ఇరవయ్యో, ముప్పయ్యో. ఇట్టి బాంబులు లండన్‌మీద పడి, శేలుతూనే వున్నాయి.

వీధిలో దూరంగా సందుదగ్గర చిరిగినపోష్టరు గాలికి ఇటూ,అటూ కదులుతూ, ఇంగ్‌సాక్ అన్న మాటలను ఒకసారి తోసింప జేస్తున్నది. మరోసారి కప్పివేస్తున్నది. ఇంగ్‌సాక్! అది పవిత్రమైన సిద్ధాంతాల ప్రోవా! ఇంగ్‌సాక్!! నయాబోల్! ద్వైతా ద్వైతం! కత శాలం రూపుమాపడం! ఇవన్నీ తలుపుకు వచ్చి, విన్‌స్టన్ తాను ఎచ్చటో సముద్రాల అడుగున కొరువల్లని కారడవులలో భయంకరమైన ఒకానొక విచిత్ర జగత్తులో, తానో భయంకరమైన రూపాన్ని దాల్చి సంచారం చేస్తున్నట్లు భావించసాగాడు. తాను ఇప్పటి పట్టి వంటరితనాన్ని అనుభవిస్తున్నాడు, భూతకాలంలో జరిగింది ఏమన్నా వుంటే అది రూపుమాసి పోయింది భవిష్యత్తును గూర్చిన ఆలోచనే పనికిరాదు. ఆలోచిస్తూవున్నా అది ఇట్లా వుంటుందని అనుకోవడం గూడా కష్టంగా వుంది ఈ బ్రతికివున్న ఈ జనంలో ఏ ఒక్క వ్యక్తన్నా తనకు అండగా నిలబడే వాడు వున్నాడా? అది అనుమానమే. ఖచ్చితంగా ఏదీ అనుకోనే వీలులేదు, పైగా ఈ పార్టీ పరిపాలన చిరంతనంగా, సృష్టిఅంతం దాకాసాగదని అనుకోవడం ఎట్లా? అనుకొని తెలుసుకోవడం ఎట్లా? తన మనస్సులో ఆడుతున్న ఈ ప్రశ్నలకు ప్రత్యుత్తరంలాగా దూరాన మంత్రివర్గం పర్యవేక్షాభి భవనాలమీద వ్రాసివున్న పార్టీటోటాకు నినాదాలు అతని కళ్లబడ్డాయి.

యుద్ధమే శాంతి! స్వాతంత్ర్యమే బానిసత్వం! అజ్ఞానమే బలం! విన్‌స్టన్ టేబులోంచి ఒక 25 సెంట్లనాణెం తీశాడు. ఆఖరికి దానిమీదగూడా ఒకవైపున అతి చిన్ని అక్షరాలతో ఈ నినాదాలు చెక్కబడివున్నాయి. మరోవైపున బడాభాయి ముద్రవుంది. ఆ నాణెంమీద వున్న ఆ బొమ్మకళ్లు గూడా నిన్ను పరీక్షచేస్తున్నట్లు వున్నాయి. నిన్ను వెంట వెంటనుంటున్నట్లు వున్నాయి. నాణాలమీద, నోట్లమీద, పుస్తకాలమీద, జెండాలమీద, పోష్టర్లమీద, సిగరెట్లమీద, ఎక్కడ చూచినా, ప్రతి వస్తువుమీదా, ఇదేబొమ్మ. అదే చూపు ఎప్పుడూ ఆ కళ్లు నిన్ను శోధిస్తూవుంటాయి. ఎప్పుడూ ఆకంఠం నిన్ను ముంచివేస్తూ వుంటుంది. నిద్రపోతున్నప్పుడు, మేలుకునివున్నప్పుడు; పని చేస్తూ వున్నప్పుడు, భోజనం చేస్తూవున్నప్పుడు, ఇంట్లో వున్నప్పుడు, బయట తిరుగుతున్నప్పుడు, స్నానాలగదిలో, పడకటింటిలో, ఈ బొమ్మను, ఆ చూపును తప్పించుకొని తిరిగే వీలే ఏమీ ఇచ్చట కనిపించదు తెలలో ఒక లెత్తెడుదూరాన తప్ప, నీలో నీది అయింది, ఇది నాది అని చెప్పుకోగల్గింది ఏదీలేదు.

నూర్యుడు ఇటునుంచి, అటువైపుకు తిరిగాడు. ఆ సూర్యునికాంతి కిరణాలు తమ మీదపడి, తిమ్ము ఒక పెద్ద వెలుగుగా చూపించలేకపోతున్న కారణంచేత మంత్రివర్గం సత్యశాఖ భవనాలలోని కిటికీలన్నీ, ఇక్కడ ఈ కిటికీలోంచి చూచినప్పుడు వల్లబడి ఒకమహాస్థల దుర్గం గవాక్షాలా గా భయంకరంగా కన్పిస్తున్నాయి. పిరమిడ్ లాగావున్న ఆ భవనాల ఆకారాన్ని చూచి బిన్‌స్టన్ గుండె భయంతో పంకుచితమైపోయింది. అభిభవనాలు చాలా దృఢమైనవి. వాటిని ఏవిధంగానూ పడగొట్టడం సాధ్యంకాదు. ఒక వెయ్యి రాకెట్ బాంబులను వేసినా, దానికి చెంబ్రుకవ్రాసి దెబ్బతగలదు. మళ్లీ అతని ఆలోచనలు డెయిరీమీదకు వెళ్లాయి. ఇది ఎవరికోసం వ్రాస్తున్నాను? అన్న ప్రశ్న మళ్లీ ఉదయించింది. భవిష్యత్తుకోసం వ్రాస్తున్నాను; భూతకాలంకోసం వ్రాస్తున్నాను-వట్టి ఊహల్లో సృష్టించుకొన్న ఏదో మనుష్యులకోసం వ్రాస్తున్నాను; ఈ విధంగా తిరిగి సమాధానం చెప్పుకున్నాడు. ఇదంతా చేస్తున్నందుకు తనకు లభ్యమయ్యే అనుభవం ఏమిటి? మృత్యువు. మృత్యువుతో అయినా ఆ అనుభవం ఒక విధంగా బాగానే వుంటుంది. ఇందుకుగాను తన అనుభవానికి వచ్చేది రూపుమాసిపోవడం. తాను అన్న ఒక వ్యక్తి ఎప్పుడో ఒకప్పుడు బ్రతికివున్నట్లు ఆనమాలేవీ లేకుండా చేసుకోవడం; ఈ డెయిరీని తగులబెట్టివేస్తారు. తన్ను మరిచివేస్తారు. ఈ డెయిరీలో తాను ఏమన్నా వ్రాసినా అది మతికింకరులను దాటిపోదు. ఆ తర్వాత దాని ఉనికి నశించిపోతుంది. దానికి సంబంధించి పద్యమూ తుడిచివేయబడుతుంది. నీవు అన్న ఒక వ్యక్తి బ్రతికివున్నట్లు రూఢి ఏమన్నా వుంటేగదా భవిష్యత్తుకు ఏమన్నా చెప్పగల్గేది. అసలు నీవే వుండవు. నీవువున్నట్లు ఋజూ ఏమీ వుండదు. నీతోపాటు నీకు సంబంధించి సర్వమూ రూపుమాసిపోతుంది. నీవు పుట్టనూ లేదు; బ్రతకనూలేదు. గిట్టనూలేదు. ఇక నీవు అన్నవాడివి, ఇంకా చెప్పేదేమిటి?

సర్వదర్శనం పథ్నాలుగు గంటలు కొట్టింది. పదినిమిషాల్లో తాను బయలుదేరివెళ్లాలి. పథ్నాలుగు గంటలముప్పయినిమిషాలయ్యేసరికి తాను ఆఫీసులో హాజరైవుండాలి.

గడియారం గంటలు కొడుతున్నప్పుడు విన్‌స్టన్‌లో ఒక కొత్త ఉత్సాహం పుట్టుకవచ్చింది. ఈ తాను వున్నవాడే, తాను, వ్రాస్తున్న ఈ సత్యాన్ని చూచేవాడు, వినేవాడు ఎవడన్నా వుంటాడా? అట్టిదేమీ జరగదు. తానే ఈ అఖండ ఏకాంతంలో ఈ సత్యాన్ని గూర్చి వ్రాస్తున్నాడు. అదే అతనికి తృప్తినికల్గిస్తున్నది. తాను ఈ సత్యాన్ని వ్రాస్తున్నంతసేపు, కాలం, అనవచ్ఛేదమై సాగిపోతున్నది. మానవీయభావ ప్రపంచ సౌరంతర్వ్యతా వైభవాన్ని నిలబెట్టడం అంటే నీవు చెబుతున్నది ఒకరు వింటున్నారా, లేదా అన్న విచారణ కాదు నీకు కావలసింది, విచక్షణను కోల్పోక, ఇంగితానికి స్వస్తి చెప్పక నీవు మన గల్గినప్పుడు, సర్వమైన మానవీయ మర్యాదలు నీమీదుగా ముందుకు పోగల్గుతాయి విన్‌స్టన్ కిటికీ దగ్గర నుంచి టేబుల్ దగ్గరకు వెళ్ళాడు. కలం తీసుకున్నాడు. నీరా బుడ్డిలో ముంచి, తీసి, వ్రాయడం ప్రారంభించాడు.

భవిష్యజ్జనలకొనికి భూతకాలానికి, ఏ కాలంలో స్వతంత్రమైన ఆలోచనలు చేసుకోడానికి పాదకాశం స్వాతంత్ర్యం వుండి,ఒక మనిషి ఆలోచనలు ఒక మనిషివి, ఇంకో మనిషి ఆలోచనలు ఇంకో మనిషివి, అయి, ఒంటరి తనంలో పడివుండి మనస్సును బ్యాంగింపు కోవపరంలేని కాలానికి- సత్యం, సత్యంగా గుర్తింపబడి, చేసిన పని చేసినట్లు చలామణీ అయ్యే కాలానికి—

ఏకరూపంయుగం నుండి, ఏకాంత బాహుయుగం నుండి, బడాభాయి యుగం నుండి, ద్వైతా ద్వైతయుగం నుండి—అభినందనలు

ఇక నేను వచ్చేపోయాను- ఈ భావంవిన్‌స్టన్‌కు కల్గింది. ఇప్పుడు తన భావాలు పదటపడి, ఆ భావాలకు శబ్ద జగత్తులో ఒక రూపాన్ని కల్పించడం చేతనయిన ఈ క్షణంలో, తాను ఒక స్పష్టమైన నిశ్చయమైన నిర్ణయానికి రావడం సాధ్యమైనదని గూడా విన్‌స్టన్ ఇప్పుడు తెలుసుకో గల్గాడు. ఒక కర్మ అంటూ జరిగితే, ఆ కర్మ ఫలితం గూడా అందులోనే వుంది. మళ్లీ విన్‌స్టన్ వ్రాస్తున్నాడు.

"మత్యపరాధంవల్ల మరణిరా రాక ఆగడం లేదు. మత్యపరాధమే మృత్యువు."

తాను ఎట్లాగూ చావక తప్పదు. మృత్యువును గూర్చిన ఈ జ్ఞానంతనకు కల్గినప్పుడు, సాధ్యమైనంత కాలం బ్రతికి వుండటానికి ప్రయత్నం చేయవలసిన అవసరం కల్గుతున్నది. విన్‌స్టన్ కుడిచేతి వ్రేళ్ళు రెంటికి సిరా అంటింది. ఇటువంటి ఆసందర్భంలో ఏదో ఒకటి చాలు. మనిషిని బయటపెట్టివేయడానికి, ఇట్లా ఒక మనిషి గుట్టు బయటపెడితే, తమకు ఏకాంతరిగి పడుతుందనుకునే ఉత్సాహం వంకులు బుద్ధివంకులు—వీరికి కొదువ ఏమీ లేదు. ఆ ముగ్గు బుట్టతల ఆడమనిషి వంటిదో, ఆ నల్లజుట్టు ఆడవస్తాదు వందిదో-ఇట్టివాళ్ళు చాలామంది వున్నారు. ఈ ఫలహారం సమయంలో అసలు వీడు ఏమిటి వ్రాస్తున్నాడు? వ్రాస్తున్నాడుపో, ఆ ముసలికలంతో పని ఏమి వచ్చింది? ఇంతకీ వీడు వ్రాసేది ఏమిటి? ఇట్టి ఆలోచనలు పుట్టి, పట్టలేక, ఎక్కడ ఊదితే పని జరుగుతుందో, అక్కడ ఊదేస్తారు. విన్‌స్టన్ స్నానాల గదిలోకి వెళ్ళి, నల్లగా ముద్దకట్టి గొగ్గులుగా రాగిడిమట్టి వెల్లులాగావున్న సబ్బుపుచ్చుకొని, మెరుగు కాగితం పెట్టి కొయ్య ముక్కను నునుపు చెయ్యడానికిగాను రుద్దినట్లు, ఆచేతికి అయిన సిరానుకాస్తా తోమి పారవేశాడు.

డెయిరీని డ్రాయరులోనే పడవేశాడు. ఇప్పుడ ఇక దాన్ని ఎక్కడో చాటుగా దాచవలసిన అవసరం విన్‌స్టన్‌కు కన్పించలేదు. ఈ దాచక పోవడంలో ఇంకో రహస్యంగూడా వుంది. ఈ డెయిరీని తాను వ్రాస్తున్నట్లు ఎవరన్నా కనిపెట్టారా? లేదా? ఆవిషయం ఇట్లా అయితే తేలిగ్గా తెలుసుకోవచ్చు. ఆ కాగితాల అంచులకు ఏ రోమంతాకినా, సంగతి విశదం అయిపోతుంది. ఇంకా కొంచెం జాగ్రత్త పడటం ఎందుకైనా మంచిది. డ్రాయరులో మూలగా పొట్టంలోవున్న తెల్లని పాడిని కొంత తీసుకొని, దాన్ని డెయిరీ అట్టల మూలల్లో వుండే మడతలో పోతాడు. ఈ పుస్తకాన్ని ఎవరు కదిపినా అది క్రింద పెలుతుంది.

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

ఆగస్టు 17-వ తేదీ మొదలు 23 వ తేదీ వరకు

గ్రహస్థితి

రవి. శుక్రులు (సింహం) కుజుడు (తుల). బుధుడు (కటకం). గురువు (మేషం) శని (కన్య) రాహువు (మకరం) చంద్రుడు (మిథునం,కటక,సింహం, కన్యల్లో.)

రాశ్యంతర గ్రహయోగములు

19 బుధ చంద్ర (యుతి). 22 గురు చంద్ర కోణం.)

22. శుక్ర చంద్ర (యుతి). బుధ (బుజుర్వర్తనం).

మార్కెటు మార్పులు

గురు కుజవేధ అన్నిమార్కెట్టులలో నూ ముఖ్యాన్ని పైవైపే యుంచడానికి ప్రయత్నం చేస్తుంది. ఇతర ఆటంకాల వల్ల చెప్పకోదగిన అభివృద్ధిఅగపడదు. వీలైనంతవరకు అభివృద్ధిని వాయిదా వ్యాపారాలలో అమ్మి నానా కొళంగా గమనించికొనడానికే వినియోగించుకొనండి. వెండి బంగారులలో ప్రధమంలో తాత్కాలికంగా కొంతలేచి కలుగుతుంది. వాటాలూ, నూనెలూ, కొంత పెరుగుతవి.

మీలగ్న (రాశి) ఫలాలు

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1-వ పాదం)

ఈవారంలో మీలగ్న (రాశి) అధిపతి సంచారం అష్టమంలో గమనించవలసి యుంటుంది. ఆరోగ్యం గత వారంలో కన్న మేలుగా యుంటుంది వ్యాపార ఉద్యమాల్లో మధ్య ఆటంకాలు కలుగుతవి కాని వారాంతానికి లాభకరంగా యుంటవి. కుటుంబంలో వారిమధ్యంలో ఎవరికో యొకరికిఅనారోగ్యం బంధువులతో అభిప్రాయ భేదాలు కలుగుతుంది 17. 20. ముఖ్య పరిష్కారాలకూ - శుభ కార్య నిర్ణయాలకూ-ప్రయాణానికీ మంచిది.

వృషభం (కృత్తిక,2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో 17 వృథాగా కాలం గడుస్తుంది. మిత్రులకు ఆశాభంగం కలిగించెదరు. 18-19 ల్లో క్రమ మీద యత్నకార్యాలు సాధించకలుగుతారు. ఇతరులను తృప్తిపరచడానికై ఖర్చులు పడడం కలుగుతుంది. 20. 21 ల్లో వృథా క్రమ-ఫలం స్వల్పం - వారాంతంలో వ్యాపారవృత్తులు లాభకరంగా యుంటవి. కాని ఆరోగ్యం తృప్తికరంగా యుండవు వ్యాపార స్పెక్యులేషన్లలో ఇంకా మంచి సమయం రాలేదని గమనించి యుండండి.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో ముఖ్య గ్రహబలం మీకు కొంత అనుకూలంగా యుంది. ఇంతవరకు ఎదురు తిరుగుతూయుండిన వ్యవహారాలన్నీ అనుకూల మార్గంలోనికి రాగలవు. మిత్రులసహాయం కలుగుతుంది. ఆగిన పరిష్కారాలు ముగించ కలుగుతారు. కుటుంబ పరిస్థితులు కొంత విసుగు కలిగించకలవు. 17 ప్రయాణం లాభకరం. మిత్రులవల్ల సంతోషం కలుగుతుంది. 18, 19 ల్లో మనస్సు నిలకడగా యుండదు. 20, 21, 22 ల్లో మీరు తలపెట్టి సాధించలేనిదేమి యుండదు. ఆరోగ్యాభివృద్ధి కలుగుతుంది.

కర్కాటకం (పునర్